పచ్చిరొయ్యలు
సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925

ఈకాలం
THE HONEST TELUGU DAILY

సముద్రపుచేపలు
సంప్రదించాల్సిన నెంబర్ 93813 43925
Sea food.. Salmon, Tuna, Cod, Tilapia, Snapper, Shrimp, Lobster, Crab available
linga frozen food, bhatti savargav road, adilabad.

Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149



## "రంగినేని" నేతృత్వంలోని AIFB పార్టీలో..

# చేరికల సందడి!

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీష పవన్ రావు నేతృత్వంలోని AIFB పార్టీలో చేరికల సందడి నెలకొంది. వార్డ్ నెంబర్ 3కి చెందిన మాజీ కౌన్సిలర్ గొర్ల రాము బిజెపికి రాజీనామా చేసి AIFB పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వార్డు నెం.39 పిట్టలవాడ కాలనీకి చెందిన గొడ్డెల్ల ప్రియాంక రమేష్, ఆయన అనుచరులు వాటితో పుచ్చుకున్నారు. 48వ వార్డు, ద్వారకానగర్ మోచిగల్లి కాలనీల నుంచి స్వచ్ఛందంగా BRS, BJP పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రంగినేని మనీష ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) పార్టీలో చేరారు.





ఈకాలం
THE HONESST TELUGU DAILY
"మున్సిపల్ ఎన్నికల్లో" పోటీ చేస్తున్న అభ్యర్థులకు శుభవార్త
మేము అన్ని రకాల పాటలను పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం రెడీ చేసి ఇస్తాము
పాట రాయడం మరియు క్రియేట్ చేసి ఇవ్వడము మా వంతు.
డీజే, ఫోక్, సినిమా అన్ని రకాల పాటలు చేయబడును.
కేవలం మీరు మీ వివరాలు పంపిస్తే చాలు పూర్తి వివరాల కోసం ఈ కింది నెంబర్ పై సంప్రదించండి.
"ఈకాలం" దినపత్రిక ఆధ్వర్యంలో పాటలు రాసి పాడి ఇవ్వబడును.
Phone number +918688339954








ఈకాలం

THE HONEST TELUGU DAILY








Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149


## "జాగృతి"తో ప్రమోద్ నాయకత్వ ఆరంగేట్రం..

# అంచలంచెల పయనం!

## 11వ వార్డుపై దృష్టి..

## AIFB పార్టీ తరఫున కౌన్సిలర్ గా ఆయన సతీమణి పోటీ..



తెలంగాణ జాగృతి కార్యకలాపాలతో నాయకత్వ ఆరంగేట్రం చేసిన అసపు ప్రమోద్ అంచలంచెల పయనం సాగిస్తున్నాడు. అనతి కాలంలోనే జిల్లా గాండ్ల సంఘం అధ్యక్షులుగా నియామకమై అటు కుల సంఘంతో పాటు, తను నివాసం ఉంటున్న 11వ వార్డుపై దృష్టి కేంద్రీకరించాడు. తాజా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ లో రంగినేని మనీషా పవన్ రావు నేతృత్వం వహిస్తున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున 11వ వార్డు నుంచి తన సతీమణి అసపు నిరోష ప్రమోద్ ను పోటీ చేయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.





### "ఎలిటిల్ హెల్ప్" ద్వారా సేవలు..

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూచనల మేరకు కార్యక్రమాలు చేస్తూ అక్కడ కీలక మవడమే కాకుండా, ఏ లిటిల్ హెల్ప్ ఫౌండేషన్ పేరిట సేవా కార్యక్రమాలు మొదలుపెట్టాడు. పేదలకు అనాధలకు ఆహార పంపిణీ తో పాటు గిరిజన గ్రామాల్లో ఉండే పాఠశాలల్లో స్కూల్ బ్యాగ్స్ బాటిల్స్ తదితర వస్తువుల పంపిణీ చేస్తున్నాడు. తాజా మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో తన భార్యను బరిలోకి దించి కాలనీవాసుల మన్ననలు పొందే ప్రయత్నం చేస్తున్నాడు.









